బాధితులకు పరామర్శ

నేరడిగొండ: బాధితులతో మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

నేరడిగొండ, జనవరి 3 : బోరిగాం గ్రామంలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పర్యటించారు. పీఏసీఎస్ డైరెక్టర్ జాదవ్ గోపిచంద్, కారోబారి జాదవ్ దాస్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారిని పరామర్శించారు. ఆరోగ్య విషయమై ఆరా తీశారు. అనంతరం మాజీ సర్పంచ్ జాదవ్ పవన్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానక్‌సింగ్, నాయకులు రాథోడ్ సురేందర్, ప్రతాప్ సింగ్, గ్రామ పెద్దలు ఉన్నారు.

బోథ్, జనవరి 3: అనారోగ్యంతో బాధపడుతున్న సాకెర మాజీ సర్పంచ్ మీరాబాయిని శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పౌష్టికాహారం అందించాలి

నార్నూర్, జనవరి 3 : అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ సీడీపీవో శారద అన్నారు. మండల కేంద్రంలోని జీన్‌గూడ అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. రక్తహీనత నిర్మూలనకు పౌష్టికాహారం అందించాలన్నారు. ఆమె వెంట అంగన్‌వాడీ టీచర్ పంచశీల, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

నార్నూర్, జనవరి 3 : విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని వైద్యాధికారులు మనోజ్, రాజమణి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్యంపై పలు సూచనలు చేశామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కేశవులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలాజీకాంబ్లే, సిబ్బంది పాల్గొన్నారు.

క్షయ నివారణపై అవగాహన

జైనథ్, జనవరి 3 : కాప్రి గ్రామంలో శుక్రవారం జిల్లా టీబీ అధికారి డాక్టర్ సుమలత వైద్య శిబిరం నిర్వహించారు. క్షయ నివారణపై అవగాహన కల్పించారు. గ్రామస్తులకు రక్త, తెమడ పరీక్షలు చేశారు. జైనథ్ ప్రాథమిక ఆరోగ్య వైద్య మొబైల్ వ్యాన్‌లో 60 మందికి చాతి ఎక్స్ రే తీశారు. కార్యక్రమంలో డాక్టర్ నైనత, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కడెం, జనవరి 3: ఉడుంపూర్ గ్రామానికి చెందిన గడ్డం శంకరవ్వ-స్వామి నిరుపేద కుటుంబం. స్వామి భార్య అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన నవ యువ యూత్ సభ్యులు బాధిత కుటుంబానికి రూ.11500 ఆర్థిక సాయం అందజేశారు.

ఆంగ్ల భాషలో పరిజ్ఞానం తప్పనిసరి

సోన్, జనవరి 3: ఆంగ్ల భాషలో పరిజ్ఞానం తప్పనిసరి అని సోన్ ఎంఈవో తొడిశెట్టి పరమేశ్వర్ అన్నారు. శుక్రవారం సోన్‌లోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్జ) సోన్ మండల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస, ఆంగ్ల ప్రతిభా పాట పోటీలను ప్రారంభించారు. ఉపన్యాస పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు చైత్ర (కడ్తాల్), సయ్యద్ ఐమన్ (సోన్), పూజిత(పాక్‌పట్ల) గెలుచుకున్నారు. ఒలింపియాడ్ విభాగంలో ప్రథమ వశీకర్(పాక్‌పట్ల), ద్వితీయ సయ్యద్ మదీహ దనిశ్ (సోన్), తృతీయ విజ్ఞానేశ్వరి గెలుచుకున్నారు. అనంతరం ఆంగ్ల భాషకు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆపరేషన్ స్మైల్

సోన్, జనవరి 3 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమం నిర్మల్ డివిజన్‌లో విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఆపరేషన్ స్మైల్ ఇన్‌చార్జి సబ్ ఇన్‌స్పెక్టర్ సాదిక్ హుస్సేన్ తెలిపారు. శుక్రవారం నిర్మల్‌లోని కలెక్టరేట్ పరిసర ప్రాంతంలో ఐకే రెడ్డి చౌరస్తాలో మెకానిక్ దుకాణంలో ఇద్దరు మైనర్లు పని చేస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. బడి మానేసి పని చేస్తున్న బాలలను చేరదీసి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి బాలల సంక్షేమ సమితి సభ్యులు సైమన్ సుందర్, శ్రీలత ఆదేశాల మేరకు వారిని పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. మైనర్లతో పని చేయిస్తున్న యజమాని అజీజ్‌పై కేసు నమోదు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఆపరేషన్ స్మైల్ సిబ్బంది, హెడ్‌కానిస్టేబుల్ అబ్దుల్ జమీర్, కానిస్టేబుళ్లు ముత్యం, నరేశ్, వజ్రమ్మ, నరేందర్, సగ్గం రాజు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

బాసర, జనవరి 3 : ఆర్జీయూకేటీ బాసరలో శుక్రవారం పుస్తకాన్ని ఆవిష్కరించారు. పీయూసీ 2 చదువుతున్న బానోతు మోహన్ అనే విద్యార్థి రచించిన ద పీరిఇయడ్ ఆఫ్ 2024 అనే పుస్తకాన్ని వీసీ గోవర్ధన్ ఆవిష్కరించారు. ఈ పుస్తక సహ రచయితలుగా కే హేమన్, అజ్మీర చరణ్, ఎన్ శశివర్ధన్ సహకరించినట్లు విద్యార్థి తెలిపారు. వీరిని వీసీ అభినందించారు. పుస్తకంలో ప్రధానంగా 2024లో జరిగిన ప్రధానమైన ఘట్టాలు, విశేషాంశాలు, అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రీయ, ప్రాంతీయ, క్రీడా బిజినెస్ రంగాల అంశాలను పొందుపరిచినట్లు తెలిపారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ

ప్రధాన న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆదిలాబా ఎస్పీ గౌష్ ఆలం

ఎదులాపురం, జనవరి 3 : నూతన సంవత్సరం సందర్భంగా శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావును ఎస్పీ గౌష్ ఆలం, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ నూతన సంవత్సరం మరింత ఉత్సాహంతో జిల్లా ప్రజలకు సేవలందించాలని తెలిపారు. ఈ సంవత్సరం ఆనందదాయకంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం జిల్లా ప్రజలకు అందిస్తూ సేవలందించాలని కోరుకున్నారు. అనంతరం జిల్లాలోని పలు పెండింగ్ కేసులపై అధికారులు చర్చించారు. వారి వెంట ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, ఆదిలాబాద్ సబ్ డివిజన్ సిబ్బంది, సైబర్ క్రైమ్ డీఎస్పీ హసీబిల్లా ఉన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

ఖానాపూర్, జనవరి 3: ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు మండలాల ప్రజల హక్కులు, సమస్యలపై నిరంతరం పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన పలువురి నాయకులకు ఉమెన్స్ రైట్స్ రాష్ట్ర నాయకులు శుక్రవారం విశ్రాంతి భవనంలో అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఇందులో మండలానికి చెందిన నందిరామయ్య, రాజన్న, అంకుశరావు, ఉమెన్స్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షుడు నైతం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేశ్, మండలాధ్యక్షుడు మురళి, పలు గ్రామాలకు చెందిన ఆదివాసులు, నాయకులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

భైంసా, జనవరి 3: భైంసాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎదులాపురం: సావిత్రీబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



బోథ్: మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

బేల: నివాళులర్పిస్తున్న నాయకులు

సావిత్రీబాయి పూలేకు నివాళి

ఎదులాపురం/జైనథ్/బేల/బోథ్/ఇచ్చోడ/తలమడుగు/తాంసి/ఇంద్రవెల్లి/నార్నూర్/నిర్మల్‌అర్బన్/సోన్/సారంగాపూర్/లక్ష్మణచాంద/దిలావర్‌పూర్/నర్సాపూర్(జీ)/భైంసా/లోకేశ్వరం/కుంటాల/ముథోల్/బాసర/కుభీర్/కడెం/దస్తురాబాద్, జనవరి 3 :ప్రముఖ రచయిత్రి, సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే జయంతిని శుక్రవారం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో, ఆయా సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధికి, ఆ రోజుల్లో మహిళా సాధికారత, అక్షరాస్యత పెంపునకు చేసిన కృషిని గుర్తు చేశారు. చేసిన సేవలను కొనియాడారు. ఆదిలాబాద్ జిల్లా సోనాల జడ్పీఎస్ఎస్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. బేలలోని కుమ్రం భీం కాంప్లెక్స్‌లో తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గణేశ్, జైపాల్ సింగ్ ముండా, సావిత్రీబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే దస్తురాబాద్ కేజీబీవీలో ఎంఈవో గంగాధర్ మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు.

దస్తురాబాద్ : మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈవో గంగాధర్, హెచ్ఎం కోట వేణు



భైంసా: గోపాల్ రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

మెరుగైన వైద్య సేవలు అందించాలి

భైంసా, జనవరి 3: దవాఖానలో వైద్యులకు మెరుగైన సేవలు అందించాలని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం భైంసా ఏరియా దవాఖానను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలన్నారు. దవాఖానలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఏరియా దవాఖానకు వచ్చే రోగులను ప్రైవేట్‌కు పంపుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని మరోమారు ఫిర్యాదులు వస్తే సహించేది లేదన్నారు. ఏరియా దవాఖానలో పార్కింగ్ సమస్యను త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఆయన వెంట ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ డా. కాశీనాథ్, తదితరులు ఉన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇంకెప్పుడు కల్పిస్తారు

నివాళులర్పిస్తున్న డాక్టర్ కిరణ్ కొమ్రేవార్

భైంసా, జనవరి 3 : అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీ ఇంకెప్పుడు అమలు చేస్తారని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ అన్నారు. శుక్రవారం భైంసాలోని తన కార్యాలయంలో సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందన్నారు. కాలయాపన చేయకుండా వెంటనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రుణమాఫీ చేయకపోతే ఆందోళన చేస్తాం

తలమడుగులో మాట్లాడుతున్న రైతులు

తలమడుగు, జనవరి 3: తమకు పూర్తిస్థాయి రూ.2లక్షల రుణమాఫీ చేయకపోతే త్వరలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని పలువురు రైతులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రైతుభరోసా, కౌలు రైతులకు రైతు భరోసాను ప్రభుత్వం త్వరగా అందించాలన్నారు. లేని పక్షంలో మండలంలోని ప్రతి గ్రామం తిరుగుతూ రైతు జేఏసీ ఏర్పాటు చేసుకొని త్వరలోనే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రూ.2లక్షల రుణమాఫీ జరగలేదన్నారు. రైతు కూలీలకు ప్రభుత్వం ఇస్తానన్న రూ.12 వేలు ఖాతాల్లో వేయాలన్నారు. పెట్టుబడి సహాయం అందక వడ్డీలు తీసుకొని వచ్చి యాసంగి పంటలు సాగు చేసుకుంటున్నామన్నారు. సమావేశంలో రైతులు నల్ల పద్మాకర్ రెడ్డి, ఆడె శ్రీనివాస్, దేవన్న, ఊశన్న, కిషన్, సత్యనారాయణ, ఆనంద్ పాల్గొన్నారు.

హమీల అమలులో కాంగ్రెస్ సర్కారు విఫలం

ఖానాపూర్, జనవరి 3: రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల ప్రకారం అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర సహాయక కార్యదర్శి నందిరామయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఖానాపూర్‌లోని విశ్రాంతి భవనంలో పోస్టర్ విడుదల చేసి ఆయన మాట్లాడారు. ఆల్ ఇండియా డిమాండ్ డే సందర్భంగా ఈ నెల 9న రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేయనున్నట్లు తెలిపారు. చిన్న, సన్నకారు రైతులకు షరుతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అంకుశ్‌రావ్, గొరెబాయి, భీంరావ్, మధు, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా 1250 దరఖాస్తులు ఇచ్చాం

ఎదులాపురం, జనవరి 3 : మాల సంక్షేమ సంఘం ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కొప్పుల రమేశ్ ఆధ్వర్యంలో ఎస్సీల వర్గీకరణ అంశంపై శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాకు విచ్చేసిన ఏకసభ్యకమిటీ చైర్మన్ షమీ అక్తర్‌కు ఆదిలాబాద్ జిల్లా, మండల, గ్రామ కార్యవర్గ సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొని ఎస్సీల వర్గీకరణ రాజ్యాంగానికి విరుద్ధం కావున వర్గీకరణ వద్దు రాజ్యాంగం ముద్దు అని చెప్పేసి దాదాపు 1250 దరఖాస్తులను వర్గీకరణకు వ్యతిరేకంగా ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు మల్లన్న, అసోసియేట్ అధ్యక్షుడు రాఘవేంద్ర, రవి, అశోక్, లక్ష్మి, మానిక, స్వామి, రాజు, పొచ్చన్న, అశోక్, జగదీశ్, అర్జున్, భాస్కర్, రాజేశ్వర్, మండల గ్రామఅధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

అడవులను నరికితే పీడీ యాక్ట్ నమోదు

ఇచ్చోడ, జనవరి 3: ఎవరైనా అడవులను నరికివేస్తే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని ఉట్నూర్ ఎఫ్‌డీవో రేవంత్ చంద్ర హెచ్చరించారు. మండలంలోని క్రించర్‌నాథ్ బీట్‌లో అక్రమంగా చెట్లను నరికివేయడంతో పక్క సమాచారం మేరకు సిబ్బందితో కలిసి వెళ్లారు. అక్కడ కేశవపట్నంకు చెందిన 20 మంది స్మగ్లర్లు పారిపోగా అందులో షేక్ మునఫ్‌ను పట్టుకున్నారు. పట్టుకున్న కలప విలువ రూ.43 వేలు ఉంటుందని తెలిపారు. దాడిలో ఎఫ్ఆర్‌వో నాగవత్ స్వామి, టస్క్ ఫోర్స్ ఎఫ్ఆర్‌వో గంటల శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సిరికొండ ఎత్తర్ గీరయ్య, బీట్ ఆఫీసర్లు ఈశ్వర్, ఆర్ వసంత్, కుంటాల బీట్ ఆఫీసర్ పాల్గొన్నారు.

దుకాణాలు తనిఖీ

బాసర, జనవరి 3 : బాసరలోని దుకాణాలను డీపీవో శ్రీనివాస్, డీఎల్‌పీవో సుదర్శన్ తనిఖీ చేశారు. ప్రతి దుకాణదారుడి లైసెన్స్‌ను పరిశీలించారు. అదే విధంగా లాడ్జీల యజమానులతో పాత పంచాయతీ బకాయిలు చెల్లించి సహకరించాలని సూచించారు. వారి వెంట అధికారులు ఉన్నారు.

బాసరలో అగ్ని ప్రమాదం

బాసర, జనవరి 3 : బాసరలో జరిగిన రెండు అగ్ని ప్రమాదాల్లో రూ. 16లక్షల వరకు ఆస్థినష్టం వాటిల్లినట్లు ఎస్ఐ గణేశ్ తెలిపారు. వివరాల ప్రకారం... బాసరలోని బస్టాండ్ వద్ద గల శారదాప్రియ మిల్క్ బేకరి, గ్రామంలోని కుస్లులకు చెందిన దుకాణంలో శుక్రవారం వేకువ జామున షార్ట్ సర్క్యూట్ కావడంతో అగ్ని ప్రమాదం సంభవించింది. గమనించిన స్థానికులు మంటలను ఆర్పడానికి ప్రయత్నించగా పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ఫ్రిడ్జ్‌లు, ఫర్నీచర్ ఇతర సామగ్రి, డబ్బులు కాలిపోగా మొత్తం సుమారు రూ.16లక్షల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ గణేష్, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్ పవన్ చంద్ర, జేఎల్ఎం గణేశ్ పరిశీలించారు.

డిజిటల్ అరెస్టుపై అవగాహన కలిగి ఉండాలి

కుంటాల, జనవరి 3: డిజిటల్ అరెస్ట్, ఏఐ టెక్నాలజీ దుర్వినియోగం లాంటి సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని భైంసా రూరల్ సీఐ ఎం నైలు అన్నారు. శుక్రవారం కుంటాల పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబకంటి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా వాహనాలను తనిఖీ చేశారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తెలియని వారికి బ్యాంకు ఖాతా వివరాలు ఇవ్వవద్దని, అనుమానిత నంబర్ లేదా నగదు దొంగలించబడితే 1930కి డయల్ చేయాలని సూచించారు. సరైన పత్రాలు లేని 95 బైకులు, 2 ఆటోలను సీజ్ చేశారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలను గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ బైక్ హెల్మెట్ ధరించాలని కోరారు. ఇక్కడ కుంటాల ఎస్ఐలు భాస్కరా చారి, రవీందర్, మాజీ సర్పంచ్ ప్రవీణ్, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఒకరి రిమాండ్

నిర్మల్ అర్బన్, జనవరి 3: నిర్మల్‌లో వివిధ దుకాణాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీ రాజేశ్ మీనా, పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. నిర్మల్ మండలం న్యూపోచంపాడ్ గ్రామానికి చెందిన ముప్కాల రాకేశ్ రెడ్డి జిల్లా కేంద్రంలోని వివిధ దుకాణాల్లో దొంగతనానికి పాల్పడగా అతడిని పట్టుకుని జైలుకు పంపించారు. ఇటీవల జైలు నుంచి బెయిల్‌పై బయటకు రాగా...జనవరి 1న పట్టణంలో మళ్లీ దొంగతనానికి పాల్పడ్డాడు. అతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించగా తిరిగి మళ్లీ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ఉరివేసుకుని వృద్ధుడి ఆత్మహత్య

కుభీర్, జనవరి 3: కుభీర్‌కు చెందిన బత్తిన గంగారం(72) గురువారం రాత్రి ఇంటి ముందు ఉన్న రేకుల కొట్టంలో చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..గంగారం కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దవాఖానల్లో వైద్యం చేయించినా నయం కాక పోవడంతో విరక్తి చెంది గంగారం రెండు రోజులుగా మద్యం అతిగా సేవిస్తున్నాడు. గురువారం సాయంత్రం ఇంట్లో కోడలు సుజాత మాత్రమే ఉండగా ఇంటి ముందు కొట్టంలో వేలాడుతుండడతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు వచ్చి దవాఖానకు తరలిస్తుండగా మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. కుమారుడు బత్తిన దిగంబర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

హనుమాన్ ఆలయంలో చోరీకి యత్నం

భైంసా, జనవరి 3: భైంసాలోని పులేనగర్‌లో గల హనుమాన్ ఆలయంలో దుండగుడు చోరీకి పాల్పడ్డాడు. కాలనీవాసులు, వాచ్‌మెన్ లక్ష్మణ్ కథనం ప్రకారం... ముందుగా ఆలయం గేటు తాళం పగలగొట్టి ఆలయంలోకి చొరబడిన దుండగుడు హుండీలో నగదు చోరీకి యత్నించాడు. వీలు కాకపోవడంతో పక్కనే ఉన్న ఆలయ వాచ్‌మెన్ గది తాళం పగలగొట్టి అందులోని దాదాపు రూ. 10 వేల వరకు నగదు ఎత్తుకెళ్లాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆలయానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీ వాసులు తాలోడ్ శ్రీనివాస్, తాడేవార్ సాయినాథ్, ఆలయ ఇన్‌చార్జి ఆనంద్ రావు పటేల్, తదితరులు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దుండగుడిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఫుట్ వేర్ షాప్‌లో దొంగతనం

ఎదులాపురం, జనవరి 3: ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భూక్తాపూర్‌లోని న్యూ లుక్ ఫుట్‌వేర్ షాప్‌లో గురువారం రాత్రి దొంగతనమైనట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ప్రతిరోజూ లాగానే గురువారం రాత్రి ఫుట్ వేర్ షాపును మూసివేసి యజమాని షాహజత్ ఖాన్ ఇంటికి వెళ్లాడు. శుక్రవారం ఉదయం షాపుకు వచ్చిన యజమాని కౌంటర్ చింద్ర వందర చేసి ఉంది. అందులో ఉన్న నగదు రూ.2 వేలు దొంగతనం జరిగింది. ఈ సంఘటనలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ అశోక్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ చేసే ఆలోచనను విరమించుకోవాలి

ఎదులాపురం,జనవరి 3 : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ చేసే ఆలోచనను విరమించుకోవాలని ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆదిలాబాద్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థి గవ్వల లక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి సూర్యవంశీ విద్యాసాగర్, జిల్లా అధ్యక్షుడు సెడ్మాకి భీం రావ్, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభుదాస్ ఉన్నారు

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

బోథ్, జనవరి 3 : ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం గుట్టపక్కతండా గ్రామానికి చెందిన చౌహాన్ సేవంతబాయి(51) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు.. చౌహాన్ సేవంతబాయి కుటుంబీకులు ఓ వ్యక్తికి సంబంధించిన నాలుగెకరాల భూమి కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ భూమి విషయమై అత్తకొడళ్ల మధ్య గొడవలు జరగడంతో మనస్థాపానికి గురైన సేవంతబాయి శుక్రవారం బహిర్భూమికి అని వెళ్లి చేనులో పురుగుల మందు ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుమారుడు చౌహాన్ హర్‌సింగ్ బోథ్ సీహెచ్‌సీకి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. భర్త గంగాసింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నీటి కుంటలు ఏర్పాటు చేయాలి

కుంటాల, జనవరి 3: కుంటాల మండలంలో ఓలా బీట్ పరిధిలోని మహారాష్ట్ర అటవీ సరిహద్దును బాసర సర్కిల్ అటవీ శాఖ అధికారి శరవనన్ శుక్రవారం పరిశీలించారు. అటవీ ప్రాంతంలో రాళ్లు ఎక్కువ ఉండడంతో జంతువుల జీవనం కోసం రాళ్ల కట్టలు చెక్‌డ్యాంలు, నీటి కుంటలు నిర్మించాలని సిబ్బందికి సూచించారు. అలాగే మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. ఆయన వెంట డీఎఫ్‌వో నాగిని భాను, ఎఫ్ఆర్ఓ వేణుగోపాల్, ఎఫ్ఎస్‌వో కీర్తి సిబ్బంది ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ దరఖాస్తుల స్వీకరణ

ఇచ్చోడ, జనవరి 3: మండలకేంద్రంలోని సుభాష్ నగర్‌లో ఎస్సీ వర్గీకరణపై సర్వే కోసం తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయ మూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మణ్, సీఐ భీమేశ్, ఎస్ఐ తిరుపతి స్వాగతం పలికారు. ఎస్